**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

**తొవ్వ**
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 302 | బుధవారం 4-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

### కవితకు సామాజిక తెలంగాణ ఇప్పుడు
## గుర్తుకొచ్చిందా.. రఘునందన్ రావు


సిద్దిపేట జిల్లా: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి విడతలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవీ ఇవ్వలేదని.. ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. ఇవాళ(శనివారం) గజ్వేల్ పట్టణంలో అహల్యాబాయి హెరీల్కర్ విగ్రహాన్ని రఘునందన్ రావు ఆవిష్కరించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం నుంచి చంద్రపూర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. మూడువందల సంవత్సరాల క్రితం స్త్రీల హక్కుల కోసం పోరాడిన అహల్యాబాయి హెరీల్కర్ విగ్రహాన్ని గజ్వేల్‌లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఆ రోజుల్లోనే కులాంతర వివాహం కోసం ఆమె పోరాడారని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పిదాల గురించి మాట్లాడని కవిత.. ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కవిత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై పోరాడతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# ఉద్యోగుల డిమాండ్లకు
# పచ్చజెండా

### పెండింగ్ బిల్లుల చెల్లింపునకు గ్రీన్ చానల్ ?

- రేపు క్యాబినెట్ భేటీలో నిర్ణయం!.. ఒక డీఏకు సుముఖం.. రెండో డీఏపై చర్చ
- ఆర్థికేతర అంశాల్లో దాదాపు అన్నిటిపైనా సానుకూలమే
- ఏటా సాధారణ బదిలీలకు సుముఖత.. రైతు భరోసా, రైతుబీమా, బోన్‌సలపై చర్చ
- యువ వికాసంపైనా చర్చించనున్న మంత్రి మండలి
- ఉద్యోగులు, యువత, రైతుల ఆశలన్నీ ఈ భేటీపైనే


**హైదరాబాద్, జూన్ 3:** ఉద్యోగుల డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందా? పంటలకు పెట్టుబడి సాయం కోసం రైతుభరోసా నిధులు విడుదల చేస్తుందా? యువత స్వయం ఉపాధి కోసం యువ వికాసం దరఖాస్తులను ఖరారు చేస్తుందా? రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చ ఇది. ఈసారి జరగనున్న క్యాబినెట్ భేటీలో ఈ వర్గాల ఆర్థిక ప్రయోజనాలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతుండడమే ఇందుకు కారణం. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. దీంతో రాష్ట్రంలోని ఉద్యోగులు, యువత, రైతాంగం.. తమ ఆశలన్నీ మంత్రివర్గ సమావేశంపైనే పెట్టుకున్నారు. తాము లేవనెత్తిన డిమాండ్లలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై క్యాబినెట్‌లో ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని ఉద్యోగులు భావిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వానికి, ఉద్యోగ సంఘాలకు మధ్య భేదాభిప్రాయాలు రావడం, సర్కారు వెంటనే అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారి డిమాండ్లను, ప్రతిపాదనలను విని మే 31న తన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేసింది. ఆ నివేదికపై క్యాబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. కాగా, ఉద్యోగులు కోరుతున్న ఐదు డీఏలలో ఒక డీఏపై ప్రభుత్వం సానుకూలంగా ఉండగా.. రెండో డీఏ ఇచ్చే విషయంపై చర్చ జరగనుంది. దీంతోపాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్లు రూ.11 వేల కోట్లను గ్రీన్ చానల్ ద్వారా ఒక్కో విడతలో ఎంత చెల్లించాలనే దానిపైనా స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. నెలకు రూ.1000 కోట్ల చొప్పున చెల్లిస్తారా? లేక విడతల వారీగా ప్రాధాన్య క్రమంలో చెల్లింపులు ఉంటాయా? అనే అంశాలపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల సాధారణ బదిలీలు ఏటా చేయడానికి ప్రభుత్వం సుముఖంగానే ఉంది. ఉద్యోగుల ఆర్థికేతర డిమాండ్లలో 44 డిమాండ్లను అధికారుల కమిటీ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించగా.. అందులో దాదాపు అన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పదవీ విరమణ వయసు పెంపు వంటి అంశాలపైనా క్యాబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచితే నిరుద్యోగుల్లో ఆందోళన రేకెత్తుతుందని, మరోవైపు పదోన్నతులు అందక నష్టపోయే ఉద్యోగుల్లోనూ అసంతృప్తి పెరుగుతుందనే వాదన కూడా తెరపైకి వచ్చింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఆర్థిక శాఖలో స్పెషల్ సెక్రటరీ క్యాడర్ పోస్టును కొత్తగా మంజూరు చేసే విషయంపైనా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఇక ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్‌ఎస) రూపకల్పనపై ప్రభుత్వం వైద్యశాఖ నుంచే లెక్కలు, ఖర్చులు, వివరాలు సేకరించింది. ఇంకా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదు. %వారి ప్రతిపాదనలేంటో తెలుసుకోలేదు. గతంలో ఉద్యోగ సంఘాలు తమ



కాంట్రిబ్యూషన్ కింద 1 శాతం ఇస్తామని సర్కారుకు లేఖలు రాశాయి. ఈ నేపథ్యంలో దీనిపై క్యాబినెట్‌లో చర్చించి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

## నష్టాలు కాదు.. అంతిమ ఫలితమే ముఖ్యం

### మ్యాచ్ గెలవడమే ముఖ్యమైనప్పుడు
### ఎన్ని వికెట్లు పడ్డాయని చూస్తామా: సీడీఎస్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ, జూన్ 3 :** తాత్కాలిక నష్టాలనేవి సైన్యంపై ప్రభావం చూపించలేవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. ఎదురుదెబ్బల కంటే అంతిమంగా ఏం సాధించామనేదే ప్రధానమని ఆయన వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత్ కూడా నష్టపోయిందని, కొన్ని వార్ జెట్లను కోల్పోయిందని చౌహాన్ గత వారం సింగపూర్‌లో ప్రకటించారు. ఆయన తీరు సర్వత్రా విమర్శలకు గురవుతోంది. పుణెలోని సావిత్రీబాయి పులే యూనివర్సిటీలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తనపై వస్తున్న విమర్శలపై స్పందించారు. 'భవిష్యత్తు యుద్ధాలు – యుద్ధ క్షేత్రాలు' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం దాడికి ముందు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను పంచుకున్నారు. "ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మనవైపు జరిగిన నష్టాల గురించి నన్ను అడిగినప్పుడు, అదసలు పెద్ద విషయమే కాదని చెప్పాను. ఫలితమే ముఖ్యం. క్రికెట్‌లో మ్యాచ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవాలి అనుకున్నప్పుడు, ఎన్ని వికెట్లు కోల్పోయామనేది అసలు లెక్కలోకి రాదు. ఇన్ని యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. ఇన్ని రాడార్లు దెబ్బతిన్నాయి అని లెక్కలు తీసి మనం మాట్లాడుకోవచ్చు. కానీ, దానివల్ల ప్రయోజనం ఉండదు." అని అంటున్నప్పుడు ఆయన స్వరం బలహీనపడటం కనిపించింది. 48 గంటల్లో 'భారత్‌ను లొంగదీయడం' లక్ష్యంగా యుద్ధ వ్యూహాలను రచించుకున్న దాయాది దేశం ఎనిమిది గంటల్లోనే దాడులు నిలిపివేసి, చర్చల ప్రతిపాదనను ముందుకు తెచ్చిందని జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

## సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ నిర్వహించాలి
### ప్రధానికి ఇండియా కూటమి నేతల లేఖ



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని కోరుతూ ప్రధాని మోదీకి విపక్ష ఇండియా కూటమిలోని 16 పార్టీలు లేఖ రాశాయి. ఈ మేరకు న్యూఢిల్లీలో మంగళ వారం ఆ పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి జైరాం రమేష్, దీపేంద్ర హుడా (కాంగ్రెస్), ఓబ్రెయిన్(టీఎంసీ), రాంగోపాల్ యాదవ్(ఎస్పీ), మనోజ్ ఝా (ఆర్జేడీ), సంజయ్ రౌత్ (శివసేన–యూబీటీ) తదితరులు హాజరయ్యారు. మోదీకి రాసిన లేఖపై సంతకాలు చేసినా ఎం.కరుణానిధి జయంతి నేపథ్యంలో డీఎంకే నేతలు ఈ భేటీలో పాల్గొనలేదు. లేఖపై రాహుల్, ప్రియాంక(కాంగ్రెస్), అఖిలేష్(ఎస్పీ), టీఆర్ బాలు(డీఎంకే), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), అరవింద్ సావంత్(శివసేన–యూబీటీ) తోపాటు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), సీపీఎం, ఐయూఎంఎల్, సీపీఐ, ఆర్ఎస్పీ, విదుథలాయి చిరుథాయిగల్ కచ్చి(వీసీకే), కేరళ కాంగ్రెస్, ఎండీఎంకే, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీల నేతలు లేఖపై సంతకాలు చేశారని విపక్ష నేతలు చెప్పారు. ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన ఆప్.. మోదీకి విడిగా లేఖ రాస్తామని తెలిపింది. ఇక, శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ–ఎసపీ) ఈ భేటీకి గైర్హాజరైంది.

### అమెరికాలో తెలుగు విద్యార్థులకు
## అండగా ఉంటాం

పార్టీ తరపున న్యాయ సహాయం అందిస్తాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 3 :** అమెరికా వెళ్లి వివిధ కారణాలతో ఇబ్బందులు పడే తెలుగు విద్యార్థులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఎన్నో ఆశలతో ఉన్నతవిద్య కోసం వెళ్లిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి బీఆర్ఎస్ అమెరికా విభాగం తరఫునన్యాయ సహాయం అందిస్తామన్నారు. అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ(డాలస్) విద్యార్థులతో మంగళవారం జరిగిన ముఖాముఖిలో వారు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగివస్తే ఆ విద్యార్థితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతోందని, ఈ కారణంగానే తాము అండగా నిలవాలని నిర్ణయించుకున్నామన్నారు. విద్యార్థులు అమెరికా చట్టాలు, ఆ సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసలుకోవాలని సూచించారు. లక్ష్యంవైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా నిబద్ధతతో ముందుకు పోవాలన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. కష్టపడితేనే కలలు సాకారమవుతాయనేందుకు మాజీ సీఎం కేసీఆర్ జీవితమే సాక్ష్యమన్నారు. అమెరికాలో చదువుకుని భారత్‌కు తిరిగివచ్చాక.. కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు.

# గృహహింస బాధితులకు రక్షణ

- జిల్లా, తాలూకా స్థాయుల్లో ప్రత్యేక అధికారుల నియామకం ఆరు వారాల్లోపు పూర్తి చేయాలి
- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, జూన్ 3:** గృహహింస బాధితులకు రక్షణ కల్పించటానికి దేశవ్యాప్తంగా ప్రత్యేక అధికారులను ఆరు వారాల్లోపు నియమించాలని రాష్ట్ర, కేంద్రపాలితప్రాంతాల ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. గృహహింస నిరోధక చట్టం నిబంధనలు సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీషచంద్రశర్మలతో కూడిన ధర్మాసనం గత నెల 20వ తేదీన ఇచ్చిన తీర్పు తాలూకు పూర్తి వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. ఈ తీర్పు కాపీని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. తీర్పులోని ముఖ్యాంశాలు.. మహిళా, శిశు సంక్షేమశాఖలో జిల్లా, తాలూకా స్థాయిల్లో పని చేస్తున్న అధికారుల్లో కొందరిని గృహహింస బాధితుల కోసం 'రక్షణ అధికారులు'గా నియమించాలి. దీనికోసం ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంత ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు, మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి నియామకాల్ని ఆరు వారాల్లోగా పూర్తి చేయాలి. రక్షణ అధికారులు గృహహింస నిరోధక చట్టంలోని సెక్షన్ 9కి అనుగుణంగా విధులను నిర్వర్తించాలి. గృహహింస నిరోధక చట్టం సెక్షన్ 11 ప్రకారం.. బాధిత మహిళలకు చట్టం కల్పించే రక్షణ గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలి. చట్టం గురించి పోలీసు, న్యాయవ్యవస్థలతోపాటు ఇతర శాఖల అధికారులకు కూడా ఎప్పటికప్పుడు



శిక్షణనివ్వాలి. చట్టం అమలును నిర్ణీత కాలవ్యవధుల్లో క్రమం తప్పకుండా సమీక్షించాలి. కేంద్రప్రభుత్వం కూడా కీలకపాత్ర పోషించాలి. బాధిత మహిళలకు ఉచితంగా, తక్షణ న్యాయ సహాయం అందించాలని చట్టం నిర్దేశిస్తోంది. ఈ మేరకు జాతీయ న్యాయ సేవల అథారిటీ తగు చర్యలు చేపట్టాలి. బాధిత మహిళలు తలదాచుకోవటానికి షెల్టర్‌హోం, నారీనికేతన్ వంటి గృహ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. జిల్లా, తాలూకా స్థాయిల్లో వీటి వివరాలను బహిరంగంగా ప్రకటించాలి. 10 వారాల్లోపు ఇది జరగాలి. పలు రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో గృహహింస నిరోధక చట్టం సరిగా అమలు కావటం లేదంటూ 'వి ద ఉమెన్' అనే స్వచ్ఛందసంస్థ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

### 2 విడతల్లో చేనేత
## అభయహస్తం

40 వేల మంది కార్మికులకు ప్రయోజనం
తెలంగాణ చేనేత వస్త్రాలకు ప్రత్యేక లోగో: మంత్రి తుమ్మల



**హైదరాబాద్, జూన్ 3:** తెలంగాణ చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 'తెలంగాణ చేనేత అభయ హస్తం' పథకం రెండు (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్, అక్టోబర్ నుంచి మార్చి వరకు) విడతల్లో అమలు చేస్తామని చేనేత కార్మికశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు 'తెలంగాణ చేనేత అభయహస్తం' పథకం మార్గదర్శకాలను జారీ చేశామన్నారు. వేతన ప్రోత్సాహం కింద ఏటా రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6,000 చెలిస్తామని మంత్రి తుమ్మల చెప్పారు. ఒక్కో విడతలో చేనేత కార్మికుడికి రూ.9,000, అనుబంధ కార్మికుడికి రూ.3,000 సంబంధిత లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తామని పేర్కొన్నారు. ఈ పథకంతో సుమారు 40 వేల మంది చేనేత, అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని తుమ్మల వెల్లడించారు. ఇక రాష్ట్ర చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా 'యూనిక్ లోగో' జత చేస్తామని, తద్వారా ఆ వస్త్రాల నాణ్యతా ప్రమాణాలు, నేత కార్మికుడి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.

# హౌసింగ్ బోర్డు స్థలాల వేలం

### హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉన్నవన్నీ
### రూ.500-600 కోట్ల ఆదాయం అంచనా

**హైదరాబాద్, జూన్ 3:** రాష్ట్ర హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లను వేలం వేయాలని సర్కారు నిర్ణయించింది. దీంతో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో బోర్డు పరిధిలో ఉన్న ప్లాట్లన్నింటినీ వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. వేలం ద్వారా రూ.500 - 600 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్ల వివరాలతో ఇప్పటికే నివేదికలను రూపొందించారు. అదే విధంగా ఆయా ప్లాట్ల వేలానికి సంబంధించి కూడా ప్రా?థమికంగా కొన్ని ధరలను నిర్దేశించుకున్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్, కూకట్‌పల్లిలోని ప్లాట్ల వేలానికి ప్రకటనలు ఇవ్వగా, త్వరలో వాటికి వేలం నిర్వహించనున్నారు.

మిగిలిన వాటికి ఈ నెలాఖరులోపు ప్రకటనలు ఇచ్చి.. ఆగస్టు–సెప్టెంబరు నాటికి వేలం ప్రక్రియను ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. కాగా, కూకట్‌పల్లిలో 18 వరకు ప్లాట్లుండగా.. వీటి వేలంతో దాదాపు రూ.150 కోట్ల వరకు ఆదాయం రావచ్చని అంచనా వేస్తున్నారు.

మరోవైపు వికారాబాద్ జిల్లా పరి?ధిలో పరిగి, రంగారెడ్డి జిల్లాలోని గచ్చిబౌలి, లక్ష్మీదేవిపల్లి, రావిర్యాల, గద్వాల, వరంగల్ జిల్లాలో ఉన్న ప్లాట్ల వేలానికి సంబం?ధించి త్వరలోనే ప్రకటనలు ఇచ్చేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

గృహ నిర్మాణ శాఖకు అనుబంధంగా ఉన్న హౌసింగ్ బోర్డు పరిధిలోని ఓపెన్ ప్లాట్లు, రాజీవ్ స్వగృహ పరిధిలో ఉన్న అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న టవర్లు, ఓపెన్ ప్లాట్ల వేలంతో వచ్చే ఆదాయాన్ని ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించాలని సర్కారు సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు దాదాపు రూ.22వేల కోట్ల వరకు అవసరమవుతోందని అంచనా.

# తెలంగాణ ఉద్యమం లో యువకుల కీలక పాత్ర

**నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న ఆరుట్ల ప్రజలు**



**తొవ్వ ,మంచాల ,జూన్ 03:**
తెలంగాణ ఆవిర్భావం జరిగి సరిగ్గా 11 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా నాటి మలి దశ ఉద్యమ ఘట్టాలను నెమరువేసుకొని ఆనాటి పరిస్థితులను అవలోకనం చేసుకున్నారు ఆరుట్ల గ్రామా ప్రజలు ఉద్యమ సమయంలో ఎక్కడ చుసిన జై తెలంగాణ అంటూ నినదించిన పల్లెలు విద్యార్థి యువకులు ఉద్యమం ఉప్పెనలా మిన్నంటింది నాడు రాష్ట్ర స్థాయిలో పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని భేష్ అనేలా చేసుకొని తెలంగాణ రాష్ట్ర సహకారంలో ఆరుట్ల యువత ముందు నిలుచున్నారు గ్రామాలో వినూత్నకార్యక్రమాలు చేస్తూ ఇ అప్పటి ఉద్యమం నాయకులు కోదండ రాం, విట్టల్ , సాంబాశివుడు, రాములు వేదిరే చల్మారెడ్డి , ఖాసీం లాంటి నాయకులు ప్రత్యేకంగా ఆరుట్ల గ్రామ యువకులతో అనుబంధం కలిగింది ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన నాయకులు లాలగారి జంగయ్య, యండి జానీపాషా,నూకం రవి, నూతన గంటిశేఖర్ యండి జావీద్ , చిందం జంగయ్య, అనంగల్ల పరమేష్, సురేష్, కాటం రాజు, నాటి ఉద్యమం ఒక నూతనతరాన్ని ప్రజలకు పరిచయం చేయడం తో నాటి ఉద్యమ కారులే నేడు వివిధ పార్టీలలో కీలక నాయకులుగా చలామణి అవుతున్నారు

# రైతులను గోస పెడుతున్న ప్రభుత్వం

**మూడు రోజులుగా ధాన్యం దిగుమతి**

**చేయకుండా మొండి కేసిన రైస్ మిల్ యజమాని**

**బిఆర్ఎస్ పార్టీ నాయకుల జోక్యం తో రైతుల సమస్య పరిష్కారం**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 03:**
రైతులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుందని జిల్లా కలెక్టర్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడితే రైస్ మిల్లర్లు రైతుల సమస్య పరిష్కరించలేదని బి ఆర్ ఎస్ నాయకులూ అన్నారు మంగళవారం రైతులకు అండగా నిలిచిన బి ఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండలం.. నాయకులు ఎం జె ఆర్ రైస్ మిల్ యజమాన్యం..తో మాట్లాడి రైతు సమస్యలపై పోరాటం చేసి ధాన్యం తీసుకోవడానికి రైస్ మిలర్ల్ దిగివచ్చేలా చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా .ఖానాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసాయం ఉపేందర్ రెడ్డి, వేములపల్లి ప్రకాష్ రావు, బత్తిని శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రైతు మేలు చేస్తానని మాటలు చెబుతూ.. సన్న ధాన్యం పండించాలని మాటలకే చెపుతూ.. ప్రతి కింటానుకు 500 బోనస్ ఇస్తానని..మోసం చేశారని ప్రభుత్వ హామీని రైతులు నమ్మి పండిస్తే.. రైస్ మిల్లర్స్ రైతులనుఅరిగోస పెడుతున్నారని అన్నారు..చివరి గింజ వరకు కొనాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.. నర్సంపేట నియోజకవర్గ రైతన్నలకు బి ఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. రైతుల ఇబ్బందులను చూసుకుంటూ ఊరుకునే పార్టీ బి ర్ ఎస్ పార్టీ కాదని అన్నారు.. ఏ యాజమాన్యం రైతులను ఇబ్బంది పెట్టొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆబోతు అశోక్ యాదవ్, గుగులోతు వెంకన్న, మాజీ జెడ్పిటిసి బాలు, వడ్డే రాజశేఖర్, జున్ను రాజు, తదితరులు రైతులు పాల్గొన్నారు.

# జెండా అవనతం మరిచారు

**తోవ్వ, బయ్యారం జూన్ 3**



మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి పక్కనే, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద అధికార పార్టీ నాయకులు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను సోమవారం ఎగురవేసి, జెండాను సాయంత్రం అవనతం చెయ్యడం మర్చిపోయారు. మంగళవారం వరకు ఎత్తిన జాతీయ జెండాను రెండు రోజులైన అవనతం చెయ్యకుండా నిర్లక్ష్యం చేశారు.మంగళవారం కూడా నాయకులు అటువైపు చూడకుపోవడం కొసమెరుపు.అటుగా వెళుతున్న జనం,అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుల పట్ల, అసహనం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్నారు.ఆవిర్భావ దినోత్సవం రోజు మండల కాంగ్రెస్ నాయకులు ఎగురవేసిన జెండా ఎందుకు అవనతం చెయ్యలేకపోయారని అంత మాత్రం దానికి జాతీయ జెండాను ఆవిష్కరణ చెయ్యడం ఎందుకని జనాలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా నాయకులు జాతీయ జెండాను గౌరవించి అవనతం చెయ్యాలనీ పలువురు కోరుతున్నారు.

## పేదలకు న్యాయం ప్రజా

# ప్రభుత్వం ద్వారానే సాధ్యం

**పాలకుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 03:**
పేదలకు న్యాయం ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాలకుర్తి మండలానికి చెందిన పలు గ్రామాల పేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు..ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల నెరవేరుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే, “ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుంది, అని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు.

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**తొవ్వ ,ప్రతినిధి .జూన్ 03:**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావ్ జన్మదిన వేడుకలు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ ఆధ్వరంలో ఘనంగా నిర్వహి ంచారు ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలో చిన్నారుల మధ్యలో కేక్ కట్ చేసి మాజీ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పేద విద్యార్థులకు నోట్ బుక్ %ు% పెన్నుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులందరూ బంగారు భవిష్యత్ కలిగి ఉండాలనే లక్ష్యంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే తపనతో ఈరోజు పేద విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు .పేదోడి ఆయుధం కేవలం చదువు మాత్రమే అన్నారు . నోట్ బుక్ పెన్నుల పంపిణీ కార్యక్రమానికి డి ఎస్ ఎఫ్ ఐ నేతలు గూగులోతు సూర్య ప్రకాష్ సహకరించారని అభినందించారు ......ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం ఎన్ స్వామీ, రిఫీక్ ,యాసిన్, సాజిద్,జాకీర్, జమ్మూ , , యాకుబ్, అల్తాఫ్, దుగ్గి భూపతి,అవారిసంతోష్, దేషబోయిన శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**తొవ్వ,దంతాలపల్లి,జూన్.03**



అక్షరాలు నేర్పిన పాఠశాలలు పూర్వ విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలుగా ఉంటాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు 2001- 02 సంవత్సరంలో ఇదే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి,నేడు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డామని కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉన్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఉపాధ్యాయ బృందం మొత్తం రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యా యులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి,తరగతి గదిలో పొందిన జ్ఞానం, పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు.పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మధురమైన జ్ఞాపకాలు మది నిండా నింపుకొని వాళ్ళ సంతోషాలతో ఆనంద బాష్పాలతో సంతోష పడ్డారు.కార్యక్రమ నిర్వహణను ఘనంగా విజయవంతం చేయడానికి పాటు పడిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామయ్య, అంతిరెడ్డి, సుధాకర్, శర్మ, ప్రకాశ్, నరసింహారెడ్డి, అట్టెండర్ జానీ, పూర్వ విద్యార్థులు మండలకేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్, స్వప్న, లీలావతి, సరిత, సబిత, ఎర్రం శంకర్,సుజాత, మైనావతి, రాణి,శోభ,ఉదయ శ్రీ, మమత, శైలజ, పద్మ, దాసరి వెంకటేశ్వర్లు, కొత్త రవి, యుగేందర్, హేమ్లా, రాజు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామ బుడ్రాయి శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 03**
భోగారం గ్రామ బొడ్రాయి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం మహోత్సవ తృతీయ పండుగ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బోగారం గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్, రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు కోడి పాండు, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అంతటి మల్లేష్ గౌడ్, కోనూరు శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి రాజు , కడారి మల్లేష్, మేడి కృష్ణ, పంజాల నరేష్ గౌడ్ ,కోనూరు మల్లేష్( బొంత) తదితరులు పాల్గొనడం జరిగింది.

# భూసమస్యల పరిష్కారానికే భూభారతి సదస్సులు

**యాదాద్రి జిల్లా బీవలిగొండ: తోవ్వ ప్రతినిధి జూన్ 03**



రైతుల భుసమస్యల పరిష్కరించడానికి గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వర్కట్ పిల్లి, ఎం. తుర్కపల్లి గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహించారు. వర్కట్ పల్లి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలకు నేటి నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం అధికారులు విచారణ చేపట్టి వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని, ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు రైతులనుండి ఎం తుర్కపల్లిలో 13 దరఖాస్తులు, వర్కట్ పల్లిలో 5 దారకాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ దశరథ, డిప్యూటీ తహాశీల్దార్ పల్లవి రెడ్డి, రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఈరగాని రమ్య చంద్రిక గౌడ్




**తొవ్వ, నర్సింహులపేట జూన్. 03**
మహబూబాబాద్ జిల్లాలో సాక్షి తెలుగు దిన పత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన ఈరగాని బిక్షం చిన్న కుమార్తె ఈరగాని రమ్య చంద్రిక గౌడ్ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకు సాధించి మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ప్రస్తుతం రమ్య చంద్రిక గౌడ్ మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న వీరగాని రమ్య చంద్రిక గౌడ్ కు గ్రామస్తులు బంధువులు స్నేహితులు అభినందనలు తెలియజేశారు.

# మండలంలో ప్రారంభమైన భూ భారతి రెవెన్యూ సదస్సులు



**తొవ్వ, నర్సింహులపేట. జూన్. 03**
మండలంలోని వంతడుపుల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు చేపట్టిన భూ భారతి చట్టం లో భాగంగా మంగళవారం రెవిన్యూ సదస్సును తహాశిల్దార్ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామం లోని ప్రజలు తమ భూమి సమస్యలు పరిష్కారం కొరకు దరఖాస్తులు సమర్పించాలని వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. వివిధ సమస్యల తెలుపుటకు రెవెన్యూ సిబ్బంది చే హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ అఖిల్, మండల గణంకాధికారి కిరణ్ రెడ్డి, మండల సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆడపిల్లలే కుటుంబానికి వెలుగు దివ్వెలు

**14 వార్డు లో బత్తుల బ్రదర్స్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేలా రూపాయల వితరణ ..**




**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 03:**
ఆడపిల్లలే ప్రతి కుటుంబానికి వెలుగుదివ్వెలు అని వారిని బతికించి మంచి విద్యా అందించాలని బత్తుల బ్రదర్స్ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల కృష్ణ అన్నారు . మంగళవారం 14 వార్డు లో వార్డు కి ఇచ్చిన హామీ (ఈ ఏడాది పుట్టిన ప్రతి ఆడపిల్లకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ) అందించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా రేఖ సంధ్య %ఎ/శీ% మదు మనుమరాలు దేవాన్షికి 10 వేల రూపాయల డిపాజిట్ పథకాన్నికి సంబంధించి ధ్రువ పత్రం అందించారు ఈ సందర్భంగా బత్తుల ఫౌండేషన్ అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లలు పురిటిలోనే చంపేస్తూ రాబోయే తరాలకు ఆడపిల్లలు లేకుండా చేస్తున్నారని ఇటీవల జిల్లా కేంద్రంలో ఇలాంటి ఘటనలు బాగా జరుగుతున్నాయని వాటిని నివారించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా ప్రభుత్వమే అన్ని చేయలేవని మానవ జన్మ ఎత్తిన మనం తోటి వారికీ సహాయం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని దానిలో భాగంగా ఆడపిల్లకు 10 వేల రూపాయలు అందిస్తున్నా మని అదేవిధంగా 14 వార్డు ను దత్తత తీసుకున్నామని వార్డు లో ఏ కష్టం వచ్చిన నేరుగా తమను సంప్రదించవచ్చని ఇప్పటికే పలు కార్యక్రమాలు వేసవిలో తాగునీరు అందించామని . ప్రతి పెద్ద కుటుంబంలో ఎవరైనా మరణించిన వారి కుటుంబానికి చేయూతగా 50 కేజీ ల బియ్యం ఇస్తున్నామని అన్నారు అంతే కాకూండా ఇక ముందు అనేక కార్యక్రమాలు చేపడుతామని వార్డ్ ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబత్తుల మల్లేశం,, మంద రాజు,,గుర్రం వెంకన్న.,ముంజంపల్లి శ్రీను,, రేఖ సోమయ్యా,, బత్తుల నరసింహారావు,. అలకుంట్ల సంపత్,గద్రకోటి కుమార్.పెరుగు పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆదుకోవడం అంటే

**గండి పడిన చెరువులకు మరమ్మత్తు చేయకపోవడమా?**
**మాజీ ఎంపీ, బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత**
**ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు ఇంకింత జ్ఞానం ఉంటే తక్షణమే మరమ్మతులు చేపట్టేల చర్యలు తీసుకోవాలి.**
**మూడు పంటలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి**
**జిల్లాలో చనిపోయిన రైతుల రైతు బీమాను తక్షణమే చెల్లించాలి**





**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 03**
అన్నదాతలను ఆదుకోవడం అంటే గండిపడిన చెరువులకు మరమ్మత్తులు చేయించకపోవడమా? చనిపోయిన రైతుల రైతు బీమా చెల్లించకపోవడమేనా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మహబూబాబాద్ మాజీ ఎంపీ, భరసా జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ప్రశ్నించారు. మంగళవారం గత వర్షాకాలంలో తెగిపోయిన మండలంలోని రాజుల కొత్తపల్లి చెరువును పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా నేతలు ముత్యం వెంకన్న గౌడ్, నల్లాని నవీన్ రావు, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు చీనూరి. మధుకర్, బిఆర్ఎస్ యువనేత తూళ్ళ వివేక్ లతో కలిసి ఆమె మాట్లాడుతూ వరద బాధితుల పరామర్శకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే మరమ్మతులు చేపిస్తామని చెప్పి పది నెలలు గడిచిన మరమ్మత్తుకు నోచుకోకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మండలంలోని రాజుల కొత్తపల్లి రావిరాల చెరువులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని లేనట్లయితే సుమారు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందక పంటలు పండకఅన్నదాతలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. తక్షణమే జిల్లా యంత్రాంగం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంతోపాటు జిల్లాలో చనిపోయిన అన్నదాతల కు రైతు బీమా అందించాలని డిమాండ్ చేశారు. మళ్లీ వర్షాకాలం సంభవిస్తున్నందున ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు ఏమాత్రం రైతుల పట్ల మక్కువ ఉంటే త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యను పరిష్కరించకుంటే రైతన్నలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో స్థానిక నేతలు గజ్జల సుందర్ రెడ్డి, శ్రీరాం నగేష్, కొండా రామ్ రెడ్డి, ఎండి షరీఫ్ బిక్కె సాబ్, గ్రామస్తులు తదితరులున్నారు.

# "కబ్జా" కొరల్లో అసైన్డ్, చెరువు శిఖం భూములు?"

**అక్రమించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల నేతలు!**
**దర్జాగా భవనాల నిర్మాణం, సేద్యం చేస్తున్న భూములు**
**అసైన్డ్ చట్టం అమలు నుంచి నేటి వరకు రికార్డులు అధికారులు పరిశీలించాల్సిందే!**
**ఆక్రమణదారులు ఎవరో తేల్చాల్సిందే!!**



**తోవ్వ, నెల్లికుదురు, జూన్ 03**
అధికారంలోకి వస్తే కబ్జాకోరులనుంచి ప్రభుత్వ భూములు స్వాధీనపరచుకుంటామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని ఉత్తర ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చి 17 మాసాలు గడిచిన అలాంటి ఊసే మండలంలో లేకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన నెల్లికుదురులో 374, 317, 398, సర్వేనెంబర్ లతోపాటు పెద్ద చెరువు శిఖం, పులి కుంట, తోపాటు అనేక గ్రామాల్లోని చెరువు శిఖాల్లో అసైన్దారుల్లో కొంతమంది అడ్డగోలుగా మరికొంత భూమిని ఆక్రమించి సేద్యం చేయడంతో పాటు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. ఇందులో అసైన్డ్ భూమి ఎంత ఉందో ఆక్రమణ భూమి ఎంత ఉందో అసైన్డ్ చట్టం నుంచి ఇప్పటివరకు రికార్డులను పరిశీలిస్తే తేటతెల్లమవుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని సైతం కబ్జా చేశారనడంలో అతిశయోక్తి లేదు ఇదంతా సంబంధిత రెవెన్యూ అధికారుల అండదండలతోనే నడుస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఎంపీ ఎమ్మెల్యేలు స్పందించి ఆక్రమించిన వారిని కటకటాల్లో నిలబెట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులుగా వారికి ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు చెరువులకు హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వ భూములను గుర్తించి భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గురిమెళ్ళ,వెంకటాపురంలో
# భూ భారతి సదస్సులు

**- తహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం,తోవ్వ, జూన్ 3.**
మండలంలోని గురిమెళ్ళ, వెంకటాపురం రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం పై రెవెన్యూ సదస్సు మంగళవారం మండల తహసిల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు తమ భూ సమస్యలపై ఫిర్యాదులను అందజేసినట్లు తెలిపారు. గురిమల్ల రెవెన్యూ గ్రామం నుండి 42 రైతులు సాదా బైనమా, వారసత్వము, గతంలో పట్టా చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి భూమి హక్కు పత్రం కల్పించాలని దరఖాస్తులను అందించారని తెలిపారు. వెంకటాపురం రెవెన్యూ గ్రామం నుండి 9 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్.ఐ సందీప్,సిబ్బంది వెంకన్న, రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విత్తన షాపులను తనిఖీ చేసిన స్థానిక ఎస్సై సిహెచ్. రఘుపతి, మండల వ్యవసాయ అధికారి భోగ. శ్రీనివాస్



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 03:**
ఖానాపూర్ మండలంలోని పలు విత్తన షాపులను స్థానిక ఎస్సై రఘుపతి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేసినారు. నాణ్యమైనటువంటి విత్తనాలను మాత్రమే, అన్ని వివరాలు కలిగినటువంటి బిల్లును రైతులకు ఇచ్చి మాత్రమే విత్తనాలను విక్రయించాలని, గరిష్ట అమ్మకపు ధరను మించి విత్తనాలను అమ్మ రాదని, విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని విత్తన డీలర్లకు సూచించారు. అలాగే రైతుల నుద్దేశించి మాట్లాడుతూ, ఊళ్ళల్లో బిల్లు లేకుండా, ఎవరైనా ఇళ్ల వద్దకు వచ్చి విత్తనాలను విక్రయింప చూపితే, వెంటనే అట్టి సమాచారాన్ని వ్యవసాయ అధికారికి గాని, పోలీసులకు గాని వెంటనే తెలియజేయాలని సూచించారు. అలాంటి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొన్ని మోసపోరాదని రైతులకు తెలిపినారు. ప్రభుత్వ విత్తన విక్రయ లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలను బిల్లు తీసుకొని మాత్రమే కొనుగోలు చేయాలని, అట్టి బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపినారు.

## కాకతీయల నాటి గుడిని సందర్శించిన భద్రకాళి గుడి అర్చకులు

**వేం' ఆదేశాలతో గుడిని సందర్శించిన భద్రకాళి అర్చకులు శేషు**



**తొవ్వ,కేసముద్రం ,జూన్ 03:** కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో కాకతీయల నాటి కాలంలో నిర్మించిన గుడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి స్వగ్రామమైన అర్పణ పల్లి గ్రామ రామాలయం కు కోటి యాభై లక్షల రూపాయలతో గుడిని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఈ యొక్క గుడి నిర్మాణ ప్రతిష్ట కోసం వరంగల్ భద్రకాళి గుడి అర్చకులు శేష అర్పణపల్లి గ్రామం లో కాకతీయుల కాలం నాటి రామాయలయంను సందర్శించి నూతన గుడి నిర్మాణం కై తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ చైర్మన్ చీర రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ దస్రు నాయక్, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, ఉపసర్పంచ్ చీర వీరస్వామి గుడి నిర్మాణ నిర్వహణ కమిటీ సతీష్, మొగిలి, యాదమ్మ, కమిటీ సభ్యులు కారోబార్ రమేష్, గ్రామస్తులు,తదితరులు పాలుగోన్నారు

## వేం పురుషోత్తంరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలు

**తొవ్వ, కేసముద్రం,జూన్ 03:**



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సోదరుడు స్వర్గీయ వేం పురుషోత్తం రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళ వారం వారి స్వగ్రామం ఆర్పణపల్లి లోని వారి విగ్రహానికి మరియు వారు తండ్రి వేం చెన్న కృష్ణారెడ్డి విగ్రహాలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, నాయకులు బండారు వెంకన్న,మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి,రావుల మురళి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 3**



సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తనకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పిసిసి నాయకుడు భావన ఋషి ,హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పున్నా రమేష్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం గాంధీభవన్ లో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం గారి మద్దతు లేఖలను అందజేశారు. విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని పార్టీ కష్ట కాలంలో పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభ్యున్నతికి తనవంతు ప్రయత్నం చేశానని పిసిసి అధ్యక్షుడికి వివరించారు.

# గుండెకోట్ అమరుల త్యాగం గుండెకోతను మిగిల్చింది

**అమరుల శవాలను చూసి భయపడుతున్న కేంద్ర ప్రభుత్వాలు**

**ఖనిజ సంపద దోచుకోవడానికే ఆపరేషన్ కాగర్**

**బూటకపు ఎంకౌంటర్లు ఆపి .... చర్చలు జరపాలి**

**చింతగట్టులో రాకేష్ ,భూమిక సంస్కరణ సభలో కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ప్రజా, పౌర సంఘాల నాయకులు**





**తొవ్వ ,వరంగల్ .జూన్ 03:** గుండె కోట్ లో కేంద్ర ప్రభుత్వం జరిపిన బూటకపు ఎన్ కౌంటర్ లో 28 మంది మావోయిస్టులు అమరులు అయ్యారని అందులో మావోయిస్టు చీఫ్ నంబాళ్ల కేశవా రావు మృతి మావోయిస్టు ఉద్యమానికి గుండె కోత అని ప్రజా పౌర సంఘాల నాయకులూ ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం హనంకొండ జిల్లా లోని చింత గట్టు వేదిక గా నిర్వహించిన మావోయిస్టు మృత వీరులు రాకేష్ ,భూమిక సంస్కారణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలుప్రజా సంఘాలు మహిళా చైతన్య వేదిక పౌర హక్కుల నాయకులు, మాట్లాడుతూ దేశంలో భాజపా ప్రభుత్వం వ్యాపారులకు అండగా ఖనిజ సంపదను దోచిపెట్టడానికే ఆపరేషన్ కాగర్ పేరుతో అమాయక ఆదివాసీలను చంపుతుందని , ఇప్పటి వరకు ఐదు వందల పైగా మావోయిస్టులు బూటకపు ఎంకౌంటర్లకు బలి అయ్యారని అన్నారు , ముఖ్యంగా గండికోట లో మావోయిస్టు చీఫ్ నంబాళ్ల కేశవరావు అయన తో పాటు 28 మంది మావోయిస్టులను అతికిరాతకంగా హత్య చేశారని అంతేకాకూండా వారి శవాలను కూడా ప్రభుత్వం కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా అక్కడే ఖననం చేశారని ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా అని ప్రశ్నించారు . సుప్రీం కోర్టు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు చేసారని అన్నారు . భాజపా ప్రభుత్వం రాముని పాలనా చేస్తున్నామని చెపుతూ రావణుడి చనిపోయాక రావణుడిశరీరాన్ని వారి కుటుంబానికి ఇచ్చి అంత్యక్రియాలు చేపించారని ఈ నీతి తెలియదా అని ప్రశ్నించారు , మావోయిస్టు మృత వీరుల శవాలను చూసి ఈ ప్రభుత్వం బయపడుతుందని అన్నారు , ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపి వేసి మావోయిస్టులతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులూ పాల్గోన్నారు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల / జూన్ 03 (స్వేచ్ఛ న్యూస్)**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ కాంకేర్ లో 2025 మే 30న నక్సలైట్ల గస్తీ, శోధన సమయంలో పోలీసు బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయి. పోలీస్ స్టేషన్ కోయలీబెడ ప్రాంతం పరిధిలోని టేకాపానీ గ్రామ అడవిలో డిఆర్జి/జిల్లా దళం, 30/40 వ బిఎస్ఎఫ్ సంయుక్త నక్సల్ పెట్రోలింగ్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నపుడు , బిజిఎల్ సెల్ పేలుడు పదార్థాలు, నక్సల్ యూనిఫాంలు వైద్య వస్తువులు రోజువారీ ఉపయోగ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాలకు హాని కలిగించాలనే లక్ష్యంతో దీనిని టెకాపాని, బద్గావ్ గ్రామాల మధ్య ఉన్న అడవిలో మావోయిస్టులు పడేశారు. భద్రతా విధుల్లో నిమగ్నమైన భద్రతా దళాలకు ప్రాణ, ఆస్తి నష్టం కలిగించే లక్ష్యంతో కోయలీబెడ నుండి తడోకి మధ్య నిర్మాణంలో ఉన్న రహదారిలో బి. జి. ఎల్, మందులు మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువుల వంటి ప్రాణాంతక పేలుడు పదార్థాలను మావోయిస్టులు దాచిపెట్టారు. భద్రతా బలగాలు స్వాధీనం చేసుకోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది .


# జనం కోసం పనిచేసే వారికే జనబలం !

జనగళం మేమే..జనబలం మేమే. గులాబీదళం..పార్లమెంటులో ఉండాల్సిందే.. ఓటమి తరవాత ఇప్పుడు గులాబీ దళానికి ప్రజలు గుర్తుకు వస్తున్నారు. ప్రజలకు మేమే అండ అని చాటుకోవాలని తపన పడుతు న్నారు. అయినా అహంకారం వీడినట్లుగా కానరావడం లేదు. తమ తప్పుల వల్లనే ఓటమి చెందా మని యువరాజావారు భావించడం లేదు. చేసిన తప్పులపై సమీక్ష చేసుకుని ఉంటే బాగుండేది. కానీ కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంపై అప్పుడే నిందలు వేసే పనిలోపడ్డారు. నిలదీసే చర్యలకు పూనుకుంటున్నారు. మేడిగడ్డ అక్రమాలపై చీమకుట్టినట్లు లేదు. విద్యుత్ అప్పులపైనా నిజాలు చెప్పడం లేదు. అప్పుల చిట్టా విప్పితే ఆస్తులు సంపాదించి పెట్టామని గొప్పలు చెబుతున్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేకనానా తిప్పలు పెట్టారు. 20 ఏళ్లనాటి జర్నలిస్టుల భూ సమస్యను పరిష్కరించలేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా ఖాతరు చేయలేదు. రైతుబంధు లాంటి పథకాలతో వేలకోట్లు దుర్వినియోగం చేశారు. దళితబంధులోనూ అదే జరిగింది. వీటిపై విచారణ జరపాలన్న డిమాండ్ను సిఎం రేవంత్ రెడ్డి పట్టించుకుంటారా లేదా అన్నది చూడాలి. ఇకపోతే కాలేశ్వరంపై సిబిఐ విచారణ చేయించాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతల తీరు కెసిఆర్ను రక్షించే ఎత్తుగడ తప్ప మరోటి కాదు. సిబిఐకి అప్పగిస్తే.. ఏం జరుగుతుందో తెలియంది కాదు. అందువల్ల పదేళ్ల పాపాలపై రాష్ట్రంలోనే విచారణ జరగాలి. ఇన్ని పాపాలు చేసి..ఓడిపోయాక కూడా ఆత్మపరిశీలన చేసుకోకుండా అహంకారం ప్రదర్శించే నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. అలాగే ఇలాంటి వారు మన నాయకులని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి. సమీక్షల పేరుతో ఇప్పుడు పార్లమెంటులో అడుగు పెట్టడం ఎలా అని ఆలోచన చేస్తున్నారు. ఆధునిక రాజకీయాల్లో రాటుదేలడమన్నది అంత సులువు కాదు..ప్రజల ఆదరణ పొందడం అన్నదీ మరీ అంత సులవూ కాదు...ప్రజల నాడి తెలుసుకోవాలి. ప్రజల్లో ఆదరణ పొందాలి. ఓట్ల కోసం కాదు..జనం కోసం ఆరాటపడే తపన అన్నది ఎంతమందిలో ఉంటుంది. ప్రజలంతా పార్టీలకు అతీతంగా తమ నాయకు డు ఫలానా అని చెప్పగలిగిన వారు ఎంతమంది ఉంటారు..?

## సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

**విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**ఏ ఐ ఎస్ ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్**



**ఎల్కతుర్తి / జూన్ 03 (స్వేచ్ఛ న్యూస్)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల విద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఆపరేటర్ సురేష్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయలేదని విమర్శించారు. ఈనెల జూన్ 12న ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలో కొట్టుమిట్టాడుతున్నాయని విద్యార్థులను వంచించడం లో బి ఆర్ ఎస్ కు కాంగ్రెస్ కు పెద్ద తేడా లేదని విమర్శించారు. రానున్నది వర్షాకాలమని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొన్ని బిల్డింగ్స్ శిథిలావస్థలో ఉన్నాయని అట్లాంటి పాఠశాలల బిల్డింగులను గుర్తించి డిస్మెటల్ చేసి నూతన భవనాలను నిర్మించాలని అదేవిధంగా తరగతులకు అనుగుణంగా టీచర్స్ ను నియమించాలని పాఠశాలలో పరిశుభ్రత కోసం స్కాంవెంజర్స్ లను నియమించాలని కొన్ని పాఠశాలలకు ప్రహరీ గోడలు కిటికీలకు జాలీలు కరెంటు సదుపాయాలు లేదా వాటర్ సదుపాయం వాష్రూమ్స్ సదుపాయం లేని పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని తక్షణం వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ చరణ్, పెండ్యాల అరుణ్, చిర్ర సాయి, పెండ్యాల రామ్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థపై కార్పోరేట్ ప్రభావం

**• కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ • మాంద్యం నుంచి ఒడ్డున పడే చర్యలు శూన్యం**

**న్యూఢిల్లీ :** పాలకుల తీరు కారణంగా దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు మొదలుకుని జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యో గాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5శాతం మేర నిరుద్యో గం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడం లేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు.ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి.సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది. మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్ లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి.

## ప్రత్యర్థులు లక్ష్యంగా రాజకీయ వేధింపులు

**న్యూఢిల్లీ :** రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. తాజాగా టిడిపి నేత వర్ల రామయ్య జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటున్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO

# తొవ్వ

సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

బుధవారం తేదీ :4-06-2025 www. thovva e papaer


## తొవ్వ ముచ్చట్లు

వార్డులో రోడ్లు లేవు ... వచ్చేది వర్షాకాలం రోడ్లపైనే

డ్రైనేజి ఇవేవి సమస్యలు కావు

అర్జెంటుగా జంక్షన్ నిర్మాణాలు

చేద్దాం...

వేసిన జంక్షన్ అభివృద్ధే మళ్లి

మళ్లి చేద్దాం ...



# ప్రభుత్వ పథకాలను ప్రజలకు బాధ్యత యుతంగా చేరవేయాలి

## ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి




**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 03:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకమంగా చేపట్టిన పథకాలను లబ్ధిదారులకు చేరవేసేవిధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు , మంగళవారం మహబూబాబాద్ కలెక్టరేట్ రేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, లతో కలిసి , అధికారులతో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై , సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలని ద్రుడ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు జిల్లాలోజూన్ పదవ తారీకు వరకు ప్రొసిడింగ్ కాపీలు మంజూరు చేసి బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన అన్నిటికీ డబ్బులు వెంటనే ఇవ్వాలని సూచించారు, ప్రస్తుత వానకాల పరిస్థితుల దృశ్య జిల్లాలో తగినన్ని ఎరువులు, సిద్ధంగా ఉంచుకోవాలని, కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు,రైతులు వరి ధాన్యంతో పాటు హార్టికల్చర్ ఇతర వాణిజ్య ఉద్యానవన పంటల వేటకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు,పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖను యంత్రాంగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యాశాఖ చూపిన ప్రతిభ ఆధారంగా అన్ని విభాగాల అధికారులు జిల్లాను అన్ని పారామీటర్లలో ముందు వరుసలో ఉంచాలని సూచించారు,మహబూబాబాద్ జిల్లాలో జేఎన్టీయూ, మెడికల్ కాలేజ్, డిగ్రీ కాలేజ్, హార్టికల్చర్ యూనివర్సిటీ లకు కేటాయించిన స్థలాలను స్వాధీనపరిచి పనుల పురోగతిలో ఉన్న త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు తగిన ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇండోర్ స్టేడియం, బతుకమ్మ ఘాట్, ట్యాంక్ బండ్, రోడ్డు విస్తరణ పనులు, స్మృతి వనం, ఇన్నర్ రింగ్ రోడ్డు, కూరగాయల మార్కెట్ గాంధీ పార్క్ వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపల్ కార్యకలాపాల నిర్వహణ కోసం నూతన భవనం, రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజ్, ఎస్సీ కమ్యూనిటీ హాల్, మినీ స్టేడియం, స్వాగత తోరణాలు, బతుకమ్మ ఘాట్ అండర్ డ్రైనేజ్, డంపింగ్ యార్డ్, మెప్మా నూతన భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, రోడ్ల విస్తరణ లైబ్రరీ, ఫైర్ స్టేషన్, డిగ్రీ కాలేజ్, సబ్ స్టేషన కార్యకలాపాలు, టెండర్ నిర్వహణ కావలసిన పరిపాలన అనుమతుల కోసం జిల్లా యంత్రాంగం వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, మహబూబాబాద్, కేసముద్రం లలో

మార్కెట్ యార్డుల విస్తరణ పనుల కోసం స్థలాలను పరిశీలించాలని తెలిపారు, నారాయణపురం గ్రామ భూ సమస్యలకు నూతన భూభారతి చట్టం ద్వారా సత్వర పరిష్కారం చూపి చర్యలు తీసుకోవాలన్నారుగతంలో వచ్చిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న చెరువుల కాలువల మరమ్మత్తులు వెంటనే చేయాలని సూచించారు, కేసముద్రం ప్రాంతంలోని దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం శాస్త్రోక్తంగ ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు,అధికారులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్

**ప్రభుత్వ పథకాలను ప్రజలకు బాధ్యత యుతంగా చేరవేయాలి**

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు తీసుకోవాల్సిన ప్రణాళికలపై వివరించారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సలహాదారులు, పార్లమెంటు సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు తెలిపిన సూచనల ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు,సమావేశం అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండే విధంగా పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు

# ఇందిరమ్మ ఇళ్లకు ఇక్కట్లు..



**లబ్ధిదారుల ఎదురుచూపులు..అధికారుల నిర్లక్ష్యమా..**

**మండలంలోని 463 ఇండ్లు.. మంజూరు... పైలెట్ ప్రాజెక్టుగా గాంధీనగర్..**

**మున్సిపాలిటీ పరిధిలో 220 ఇండ్లు.......మంజూరు పత్రాలు రాలేదంటూ అధికారుల వైఖరి..**

**కలెక్టర్ కరుణించాలా...ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టాలా..మోడల్ హౌస్ నిర్మాణంలో ఎందుకంత జాప్యం..**

**ఐదు నెలలు కావస్తున్న పూర్తికాని వైనం..అవగాహన కోసం ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్..**

కసముద్రం, జూన్ 03:
ఇందిరమ్మ ఇళ్లకు ఇక్కట్లు ఎదురైనట్లు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈనెల ఆరు వరకే లబ్ధిదారుల ఖాతాలో ఇందిరమ్మ సొమ్ము జమ కావాలని పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్ లలో తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు గాంధీ నగర్ మినహా ఏ గ్రామాలలో ఇప్పటివరకు ముగ్గు కూడా పోయని వైనం... మరి ఎప్పుడెప్పుడా అంటూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా ఎందుకోసం మాకు మంజూరి పత్రాలు ఇవ్వడం లేదు కనీసం ముగ్గు కూడా పోయడం లేదని అధికారుల పై లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను మందగించడంతో మంజూరు పత్రాలు వచ్చాకనే గృహ నిర్మాణ పనులు చేపట్టాలని అంటున్నారు. మరి ఇప్పటివరకు మండల వ్యాప్తంగా మంజూరు పత్రాలు రానట్ల...? లేక కొబ్బరికాయ



కొట్టడానికి... ముహూర్తం ఖరారు చేయాలా..? ఎందుకింత ఆలస్యం అవుతుందని మండలంలోని ఆయా గ్రామాలలో లబ్ధిదారులు ముక్కునావేలేసుకుంటు చర్చించుకుంటున్నారు. కమిటీలపై కన్నెర చేసే పరిస్థితి మొదలవుతుంది. ఇదిలా ఉండగా ఇందిరమ్మ పథకం పేరుతో రూ.5 లక్షల నిధులతో నిరుపేద ప్రజలు ఇల్లు నిర్మించుకునేలా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులు మాత్రం నత్త నడకన సాగుతున్న వైనంగా మారింది.మేస్త్రీ లు రాకనా..అధికారుల అలసత్వమా లేక నిధులు అందకనో తెలువదు కానీ.. 45 రోజుల్లో పూర్తి కావాల్సిన మోడల్ హౌస్ ఐదు నెలలు గడుస్తున్న నిర్మాణం సాగుతూనే ఉంది .స్లాబ్ దశలో సెంట్రింగ్ పెట్టి సుమారు ఒక నెల పైబడింది. ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం చేయాలని తలపెట్టింది ఈ నేపథ్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జనవరి 16న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హౌసింగ్ అధికారులు స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను ఆట్టహాసంగా ప్రారంభించారు. ఇప్పటి వరకు నిర్మాణ పనులత్త నడకన సాగుతూ గోడలు కట్టి స్లాబ్ వేసేందుకు అసంపూర్తిగా సెంట్రింగ్ కొట్టి వదిలేశారు. మరి మోడల్ హౌస్ నిర్మాణ విషయంలో ఇంత అలసత్వం వెనక గల కారణం ఏమిటో..

## త్వరలోనే పూర్తి చేస్తాం..
## ఏంపిడిఓ క్రాంతి



మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేస్తాం మరో రెండు రోజుల్లో స్లాబ్ పనులు పూర్తయితాయి. లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినట్లే, జిల్లా కలెక్టర్ నుండి మంజూరి పత్రాలు రాగానే ఆయా గ్రామాలలోని లబ్ధిదారులకు అందజేస్తాం..

# నకిలీ సర్టిఫికెట్స్ ముఠా గుట్టురట్టు



**శంషాబాద్ తొవ్వ ప్రతినిధి :** విదేశాల్లో చదివేందుకు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ తో వెళ్లిన స్టూడెంట్ ను ,తయారు చేసినవ్యక్తినీ ఇద్దరు నిందితులను శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాతోజు అశోక్ మెసేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ధనలక్ష్మి ఓవర్సీస్ కన్సల్టెన్సీ లిమిటెడ్ అబ్రాడ్ కన్సల్టెన్సీ ఫకీరు గోపాల్ రెడ్డి అనే స్టూడెంట్ ఇద్దరినీ అరెస్ట్ అయ్యారు .నిందితుల వద్ద మధురై కామరాజ్ యూనివర్సిటీ కి చెందిన 13 నకిలీ మెమోలు, ఉస్మానియా యూనివర్సిటీ పేరుతో ఉన్న నాలుగు నకిలీ 10 లక్షల నగదు రొండు ల్యాప్టాప్ లు 12 ఐ ఫోన్లుతో పాటు విదేశీ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు.కతోజ్ అశోక్ బంకూర్ గోపాల్ రెడ్డి ఇద్దరిని అదుపులోకి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 3:** విద్యుత్ ఘాతం తో మహిళా మృతిచెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా , తొర్రూరు మండల కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో జరిగింది వివరలోకి వెళితే మునిసిపల్ ఆఫీస్ వద్ద నివాసం ఉంటున్న ఓరుగంటి శైలజ ( 35 ). ఈరోజు ఉతికిన బట్టలు దండం పై ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో అక్కడిక్కడే మృతిచెందారు తోఉరు పోలీస్ అధికారులు శవ పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు .

# రాచకొండను పర్యాటక హబ్బుగా తీర్చిదిద్దుతా

## మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి జూన్ 03:** రాచకొండ పర్యాటక అభివృద్ధికై కృషిచేస్తానని మునుగోడు శాసన సభ్యులు రాజగోపాల్ రెడ్డి అన్నారు . మంగళవారం తన క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాచకొండ రాచప్ప సమితి సభ్యులకు వివరాలు తెలియజేస్తూ రాష్ట్ర మంత్రి జూపల్లితో త్వరలో భేటీ కానున్నట్టు రాచకొండ పర్యాటక హబ్బుగా కేంద్ర బిందువుగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి తమ వంతు కృషి చేపడుతామని పేర్కొంటూ ముందుకై తమ ప్రభుత్వం రాచకొండ అభివృద్ధి పట్ల సానుకూలంగా ఉందని తెలిపారు సమావేశంలో రచప్ప సమితి అధ్యక్షులు బత్తుల కృష్ణ కుమార్ ప్రధాన సలహాదారు కడారు అంజిరెడ్డి పుట్టపాక మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తోరూరు మున్సిపల్ అభివృద్ధికి కృషి

## నూతన వాహనాల ప్రారంభోత్సవం15 ఆర్థిక సంఘం నుండి కొనుగోలు

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 03:** తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నూతన వాహనాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తొర్రూరు పట్టణం శుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు మున్సిపల్ వాహనాల కొనుగోలు ఎంతో అవసరం అని ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్యాలయానికి అందిన ఈ వాహనాలు, జెసిబి.వాటర్ ట్యాంకర్లు, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తోడ్పడతాయని అన్నారు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూపాయలు 89 లక్షల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగిందని మున్సిపల్ ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వందరోజుల కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.పట్టణంలోని పారిశుద్ధ్య పరిరక్షణ, డ్రైనేజ్ నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయని అన్నారు ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మున్సిపల్ వ్యవస్థను శక్తివంతం చేస్తుందని మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తే పట్టణ వాతావరణం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుంది. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఈ కార్యక్రమంలో కమిషనర్ శాంతి కుమార్. మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు. మున్సిపల్ ప్రజా ప్రతినిధులు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు స్థానిక ప్రజాప్రతినిధులు, తాజా రాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.సానుకూలంగా ఉందని తెలిపారు సమావేశంలో రచప్ప సమితి అధ్యక్షులు బత్తుల కృష్ణ కుమార్ ప్రధాన సలహాదారు కడారు అంజిరెడ్డి ఎ





